AP 4PG 09 02 2025 sunday qxp_Layout 1 09-02-2025 07:00 AM Page 1





అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 09- 02 - 2025



# ఆర్డీవో కార్యాలయాన్ని గెస్ట్ హౌస్ గా మార్చిన ఏవో

- విధులు ముగిసినా ఇంటికి వెళ్లకుండా ఇక్కడే మకాం
- ఇల్లు అద్దెకు తీసుకుంటే డబ్బులు ఖర్చవుతాయని అతి తెలివితేటలు
- వివరణ అడిగేందుకు వెళ్లిన మీడియాపై చిందులు తొక్కిన ఏవో
- ప్రభుత్వ కార్యాలయాల్లో విలేకరులకు ఏం పని, అక్రిడేషన్ ఉన్న వారు మాత్రమే విలేకరులు అంటూ ఆర్డీవో ఆవేశపు మాటలు





ఉరవకొండ, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నో పనులు చేసి ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకుందాం కుటుంబ సభ్యులతో గడుపుదాం అని అనుకునే అధికారులను చూసి ఉంటాం. కానీ ఈయన దానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాడు. ప్రభుత్వ కార్యాలయాన్ని తన గెస్ట్ హౌస్ గా మార్చుకొని ఇక్కడే ఉంటూ నన్ను ఎవరు ప్రశ్నిస్తారు అన్న ధీమాతో ఉంటున్నాడు.

ఆ అధికారి కూర్చునే గదిలోనే మంచం ఏర్పాటు

గుంతకల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఏవో భూషణం ఎన్నికల అనంతరం ఇక్కడికి బదిలీపై వచ్చాడు. తన ఊరి నుంచి ఇక్కడికి దూరం అవుతుందని రావడానికి పోవడానికి చార్జీలు ఖర్చు అవుతుందని లేదంటే ఇక్కడే ఉండాలి అంటే ఇల్లు అద్దెకు తీసుకొని ఉండాలని దానికెందుకు డబ్బులు ఖర్చు పెట్టాలని అతి తెలివితో ఒక నిర్ణయం తీసుకున్నాడు. కొత్తగా వచ్చిన కొద్ది రోజులు ఈ కార్యాలయంలోనే తన లగేజీతో ఉంటూ ఇక్కడే నిద్రించేవాడు. ఈ విషయం తన పై అధికారులకు తెలిసిన ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇక తనను అడిగే వారు లేరని ఒక మంచాన్ని నేరుగా తన గదిలోనికి తీసుకొని పోయి అక్కడే ఏర్పాటు చేసుకున్నాడు. ఆ గదిలోనే ఉదయం విధుల నిర్వహిస్తాడు రాత్రి పడుకుంటాడు. దీనిని చూసిన కార్యాలయంలో కొందరు సిబ్బంది అవాక్కవుతున్నారు.

వివరణ ఇవ్వకుండా ఆవేశంగా మాట్లాడటం న్యాయమా ?

ఈ అధికారి తన సిబ్బంది ద్వారా రాత్రి అవగానే తన మంచాన్ని తన గదిలోకి పెట్టించుకోవడం ఉదయం అవగానే అది ఎవరికి కనిపించకుండా వేరే గదిలోకి మార్చడం చేస్తున్నాడు. ఈ విషయం మీడియాకు తెలియడంతో వీడియోలు తీసి వివరణ అడిగేందుకు వెళ్లిన మీడియాపై మీకు ఇక్కడ ఏం పని మీకు నేనే కనిపిస్తున్నానా వేరే పనులు లేవా మీకు అంటూ చిందులు తొక్కారు. అక్కడే ఉన్న తన పైఅధికారి ఆర్డీవోను వివరణ అడిగేందుకు వెళితే అక్రిడేషన్ ఉన్నవారు మాత్రమే విలేకరులు అంటూ, మమ్మల్ని ప్రశ్నించడానికి మీరెవరు అంటూ ఆవేశానికి గురయ్యారు. అయితే ఇదిలా ఉండగా విలేకరులకు గత ప్రభుత్వంలో కొందరికి మాత్రమే అక్రిడేషన్లు ఇచ్చారు. అది తెలిసిన కూడా ఆ అధికారులు మీడియా ని ప్రశ్నించడం ఎంత వరకు న్యాయమో వారికే తెలియాలి.

## ప్రభుత్వ ఆదేశాలు లెక్కచేయని కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థలు,



రాయదుర్గం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

రాయదుర్గం ఈరోజు పి. డి. ఎస్. యు. ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలో మాకు వర్తించవని కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఒత్తడికి గురిచేస్తున్నారు.

ఈ సందర్భంగా పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ

రాయదుర్గం నగరంలో ప్రభుత్వ సెలవు దినాలు ల్లో కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు సమయాలు నిర్ణయించి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులతో స్పెషల్ క్లాసుల పేరుతో కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టి అదనపు క్లాసులు నిర్వహిస్తున్నారు, అదేవిధంగా మానసికంగా విద్యార్థులను ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు, ప్రభుత్వ సెలవు దినాల్లో నిబంధన వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్నటువంటి సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ హై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థులకు మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్నటువంటి విద్యాసంస్థల పాఠశాలలకు నోటీసులు జారీ చేయాలని పి. డి. ఎస్. యు.ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో పెద్ద ఎత్తున దశల వారీగా ఉద్యమాలకు శ్రీకారం చూడతామని హెచ్చరిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ రాయదుర్గం డివిజన్ అధ్యక్షులు విజయ్, బాబా పక్రుద్దీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు,

## సర్వసభ్య సమావేశంలో అధికారులపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు





కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం జరిగిన 15వ సాధారణ సర్వసభ్య సమావేశం లో ప్రజా వైద్యం పల్లెల్లో పడక వేసిందని వైద్యాధికారిపై సభ్యులు మండిపడ్డారు,ఈ కార్యక్రమ0 కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు ముందుగా వైద్యాధికారి లక్ష్మీనారాయణ ప్రభుత్వ హాస్పిటల్ లో అందిస్తున్న వైద్య చికిత్సలు తెలిపారు, నారాయణపురం సర్పంచ్ హనుమంత రెడ్డి వైద్యాధికారులకు మండలంలో డాక్టర్స్ సమయంలో హాస్పిటల్లో ఉండరు, ప్రజలకు పాముకాటుకు విష పురుగుల కాటుకు గురైనప్పుడు ప్రైవేట్ హాస్పిటలకు పోవాల్సిన పరిస్థితులు ఉంది అని వైద్యాధికారికి ప్రశ్నించాడు, ఆరోగ్యశ్రీ కింద ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యాన్ని అందించేవారు అని , ఇప్పుడు ఎలాంటి వైద్య పథకాలు ప్రజలకు అందిస్తున్నారు తెలపాలి అని ప్రశ్నించారు, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో రైతులకు విత్తనాలు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నామని తెలిపారు, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రభుత్వం తరఫున పరిహారం అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా కమ్మూరు సర్పంచ్ చి న్న రంగారెడ్డి కలగజేసుకొని ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న, యువరైతు గుండెపోటుతో చనిపోతే ఎలాంటి పరిహారము ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రశ్నించారు, పశువైద్య అధికారి శ్వేతా మాట్లాడుతూ,, పశు వైద్య శిబిరం లో పశువులకు మందులు, ఇంజక్షన్లు, ఇచ్చామని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య కూ వైస్ ఎంపీపీ దేవా వేసవి దగ్గర పడుతున్నది మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు ఈ సందర్భంగా ఆమె బదిలిస్తూ కూడేరు మండలానికి త్రాగునీటికి 22 లక్షల నిధులు కేటాయించినట్లు కదుర్గుంట గ్రామపంచాయతీకి 5లక్షలు , కూడేరు గ్రామపంచాయతీకి 4 లక్షలు , కూడేరు సత్యసాయి కాలనీ పైపుల మరమ్మతులకు 2 లక్షలు, కుదిరింపుకొండ పంచాయతీ కు 3 లక్షలు, కలగళ్ల పంచాయతీకి మూడు లక్షలు , జల్లిపల్లి పంచాయతీ కి పైప్ లైన్ కి 5 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు, మండల వైద్యాధికారి మహమ్మద్ గౌస్, ఉపాధి హామీ ఏపీ ఓ తులసి ప్రసాద్ మాట్లాడారు, ఈ కార్యక్రమం లో కూ డేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి,వైస్ ఎంపీపీ దేవా, జడ్పిటిసి అశ్విని, ఐసిడిఎస్ ఏపీ సి డి ఓ శ్రీదేవి, హౌసింగ్ ఏఈ హనుమప్ప, ఈ ఓ ర్ డి రాధ కృష్ణ కూడేరు ఎంపీటీసీ, రామాంజినేయులు,ఇప్పేరు ఎంపిటిసి రమేష్, కూడేరు సర్పంచ్ లలితమ్మ మండలంలోని సర్పంచులు , కో ఆప్షన్ నెంబర్లు పాల్గొన్నారు,

## ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకత చొరవతో తారు రోడ్డు నిర్మాణం పూర్తి
- ప్రజలకు కు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే
- కృతజ్ఞతలు తెలియజేసిన స్థానిక ప్రజలు




ఆత్మకూరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని తలుపురు గ్రామానికి తారు రోడ్డు వేయాలని తలుపురు గ్రామ ప్రజలు ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మకు ఆ గ్రామస్తులు విన్నవించుకోగా తారు రోడ్డు వేసే మీ ఊరికి వస్తానని హామీ ఇచ్చింది. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలోనే కళ్యాణదుర్గం రోడ్డు నుంచి తలుపురు వరకు₹120 లక్షలు తో తారోడ్డు వేయడం జరిగింది. దీనితో గ్రామస్తులకు నేరుగా గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లకుండా అనంతపురం చేరుకోవచ్చు ఎన్నో ఏళ్ల నుంచి తారు రోడ్డు కావాలని ఎవరిని అడిగినా పట్టించుకోలేదు పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ చూపించింది. అందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . శనివారం రోజు మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు,గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు విశ్వనాథ్ రెడ్డి, ఓబులేసు తదితరులు రోడ్డును పరిశీలించారు. త్వరలోనే మాజీ మంత్రి చేత రోడ్డు ప్రారంభిస్తామన్నారు. తా రోడ్డు వేయించినందుకు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మకు తలుపురు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జేబీఎన్ న్యూస్ 2025 నూతన క్యాలెండర్లను విడుదల చేసిన కాకర్ల బ్రదర్స్



తాడిపత్రి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం తాడిపత్రి మండల కేంద్రానికి చెందిన జేబీఎన్ న్యూస్, అనంతప్రభ తెలుగు దినపత్రిక సంస్థ చైర్మన్ మరియు ఎడిటర్ టి.విజయానంద్ 2025 వ సంవత్సరం జేబీఎన్ న్యూస్ అనంత ప్రభ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్లను కాకర్ల రంగనాథ మరియు కాకర్ల జగనాథ ,కకార్ల రంగనాయకులు చేతులమీదుగా శనివారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కాకర్ల రంగనాథ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా, ఉన్నది ఉన్నట్టుగా వాస్తవాలను వెలికి తీస్తూ విలువలతో కూడిన జర్నలిజాన్ని, వాస్తవాలను నిర్భయంగా చాటి చెప్పే సత్తా కలిగిన జేబీఎన్ న్యూస్ ఛానల్ మరియు అనంత ప్రభ పత్రికను అభినందనలతో ముంచేత్తారు. సంస్థ చైర్మన్, ఎడిటర్ టి. విజయానంద్ మరిన్ని దినపత్రిక కథనాలతో నిరంతరం ప్రజలకు సమాజానికి పాఠకులకు ఒక మంచి సందేశాన్ని అందించాలని కాకర్ల బ్రదర్స్ ఆకాంక్షించారు.

## ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం



ధర్మవరం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

ధర్మవరంలోని పీఆర్టీ సర్కిల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సంతోషం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంతో, స్థానిక బీజేపీ నేతలు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, “ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ విజయం సాధించింది. ఇది ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, నేడు ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేశాం. కాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీ యొక్క మహా నగరానికి ఈరోజు కాలుష్యం నుండి విముక్తి కలిగేలాగా ఢిల్లీ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ విజయం, ప్రతి ఒక్క భారతీయుడికీ గర్వించదగిన విషయంగా నిలిచింది” అని తెలిపారు.ఈ విజయం భారతదేశంలో రాజకీయ దృక్పథాన్ని మరింత పటిష్టం చేసి, దేశ ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరంగా పనిచేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబులేసు, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెపాకుల మాధవ్ ఆధ్వర్యంలో విలేకర్లు సన్మానం




అనంతపురం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పి. ఎచ్. పి. ఎస్. అధ్యక్షులు మన్నెపాకుల మాధవ్ ఆధ్వర్యంలో విలేకర్లు సన్మానం చేయడం జరిగింది. మన్నెపాకుల మాధవ్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సమాజానికి మంచి చేయడంలో ప్రత్యేక పత్రా పోషిచడం లో ప్రజా బలంఅధినేత చందు నాయక్ ఈరోజు అవార్డు రావడం అలాగే చందు నాయక్ సమాజానికి సేవ చేయడం బడుగు బలహీన వర్గాల చదువుకునే పెదా విద్యార్థులకు మరియు బాలికలకు తమకు ఉన్న దాంట్లో కొంతమంది పెదా విద్యార్థులకు సహాయం చేయడం మరియు ఎవరైనా ఆపధలో లో ఉన్న నిరుపేద కుటుంబాలకు వారికీ దినసరిసరుకులు పంచడం ఉమ్మడి తెలుగు రాష్టాలలో కూడా ఎవరైనా ఆపధలో వుండే వారికీ సహాయం చేయడం లో దిట్ట. ప్రతిఒక్కరికి చందు మనకు సహాయం చేయగలుడు అనే ఆశా ప్రతి ఒక్క నిరుపేదలు ఎదురు చూడడం అనంతపురం మరియు పుట్టపర్తి జిల్లా వాసులకు ఇది వరకే తెలుసు అలాంటి వారిని సన్మానం చేయడంమాకు గర్వము అంటూ పత్రిక ద్వారా తెలిపారు.

## మంద కృష్ణ మాదిగను ఘనంగా సత్కరించిన ఎస్ గైబువలి



యాడికి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పొందిన శుభ సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో హిందీ సేవా సదన్ వ్యవస్థాపకుడు మరియు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయ్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎస్ గైబువలి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ గైబువలి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందడం ఇది మాదిగలకు దక్కిన గౌరవంతో పాటు నిజమైన ఉద్యమకారులకు దక్కిన గౌరవమన్నారు, తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లలో ఆరోగ్యశ్రీ రావడానికి ఆయన ఉద్యమమే బలమైన ఊపిరన్నారు, మాదిగల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుడన్నారు, ఆయనకు మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ని అందజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంగళ రామకృష్ణకు శనివారం రోజున ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా 73.961 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్ సాధికార నియోజక వర్గ సభ్యులు సీఎం రాజు పాల్గొన్నారు.

## మరుట్లలో చీనీ తోటకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
కుడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల రెండో కాలనీ గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు తోటకు శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు 400 చీనీ చెట్లు పూర్తిగా ఖాళీ దగ్ధమయ్యాయి.డ్రిప్ పరికరాలు మరియు పైప్లైన్ గేట్ వాల్స్ మొత్తం ఖాళీ బూడిద కావడంతో దాదాపుగా నాలుగు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపాడు. కావున ఆర్టికల్చర్ అధికారులు వెంటనే స్పందించి తగిన సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా బాదిత రైతు వాపోయాడు.

## సత్య సాయి కాలనీ నీటి ఎద్దడి పై స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగదివ్య



కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని శనివారం రోజున జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మండల కేంద్రంలోని సత్యసాయి కాలనీ నందు తాగునీటి సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ జేఈ కి తెలియజేయడంతో ఆమె వెంటనే స్పందించారు. సత్య సాయి కాలనీ నందు గత వారం రోజులుగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల సమస్యను "అనంత ప్రభ " దినపత్రిక ద్వారా ఆర్డబ్ల్యూఎస్ జే ఈ అధికారిని దృష్టికి తీసుకుపోగా ఎట్టకేలకు ఆమె వెంటనే స్పందించారు. సత్య సాయి కాలనీ నందు తాగునీటి కోసం 2 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో కాలనీ నందు తాగునీటి సమస్యను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ జే ఈ నాగదివ్య తెలియజేశారు.

## కమ్మూరు గ్రామానికి చెందిన మారుతి ప్రసాద్ కనపడటలేదు



కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోనికమ్మూరు గ్రామానికి చెందిన అంకె మారుతి ప్రసాద్ శుక్రవారం ఉదయం తోటకి వెళ్ళొస్తానని చెప్పి ఎంతసేపటికి రాకపోవడంతో వారి తోట కి వెళ్లి చూసి అక్కడ కనిపించకపోయేసరికి అక్కడినుంచి హుటాహుటి న వెళ్లి ఊర్లో అందరిని విచారించారు ఎక్కడ కనిపించని పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు కారణం అన్నదమ్ముల అస్థిత కాదాలే అని ఆమె భార్య రామేశ్వరమ్మ తెలిపారు. ఎక్కడైనా ఇతను కనిపిస్తే

## శివయ్యకు గ్రామోత్సవం నిర్వహించిన శివయ్య మాలదారులు








యాడికి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత బోగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా శివపార్వతులకు పురోహితులు శ్రీ భాస్కర జనార్ధన శర్మ మరియు అయ్యప్ప స్వామి ఆలయ పూజారి నాగరాజు స్వామి శివదీక్ష పరుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఏర్పాటు చేసి ఆలయ పురోహితులు దినేష్ స్వామి మండల కేంద్రంలోని పురవీధుల గుండా స్వామి వారి భక్తి పాటలతో, మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి బొంబాయి రమేష్ నాయుడు, వందలాదిమంది శివ స్వాములు, శివభక్తులు పాల్గొన్నారు

## సర్పంచ్ అంటూ సర్వసభ్య సమావేశానికి హాజరు





కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
కూడేరు మండలం నందు శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం నందు సర్పంచ్ గా సమావేశంలో హాజరు కావడం జరిగింది, మరుట్ల సర్పంచ్ అంటూ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి దగ్గర అంగన్వాడి పాఠశాల మరుట్ల రెండవ కాలనీ యందు అంగనవాడి పాఠశాల భవనం లేదని సిడిపిఓ శ్రీదేవిని ప్రశ్నించారు, సర్పంచ్ గారు చెప్పండి అంటూ అధికారి ఆయనకు సమాధానం తెలియజేశారు, అంటే ఇతను మరుట్ల సర్పంచు కాదు, మరుట్ల సర్పంచ్ లావణ్య, ఆమె బదులుగా సర్పంచ్ మామ నాగరాజు ప్రతి సమావేశంలోనూ పాల్గొంటాడు, ప్రభుత్వం ప్రజా ప్రతినిధులే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొనాలని తెలియజేసిన ఇలాంటివారు తరచూ వస్తుంటారు, అధికారులు ఇలాంటి వారు సమావేశంలో పాల్గొనకుండా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలే పాల్గొనాలని పలువురు అధికారులు నాయకులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా..టీడీపీ గ్రీవెన్స్



అనంతపురం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
అనంతపురం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్ సాగింది. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు అర్జీలను స్వీకరించారు. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. కొన్నింటిపై అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా రోడ్డు సరిగ్గా లేదని, చెత్త ఎత్తడం లేదని డ్రైనేజీలు తీయడం లేదని ఇళ్ల పట్టాలు కావాలని ఇలా పలు రకాల సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు ఈ గ్రీవెన్స్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రజలు నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నామని.. వీటిన్నింటినీ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో పరిష్కారం చూపిస్తామని వారు స్పష్టం చేశారు. అర్బన్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివాహానికి హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్



అనంతపురం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
అనంతపురము బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన శ్రీమతి గాజుల కామాక్షమ్మ, శ్రీ గాజుల వెంకటయ్య కుమారుడు శ్రీ జి.వెంకటేశ్వర్లు తాడపత్రి పట్టణానికి చెందిన నీలి సలోచన శ్రీ జయరాములు గారి కుమార్తె శ్రీ లావణ్య గారితో వివాహాన్ని జరిపించేందుకు పెద్దలు నిశ్చయించినారు. శనివారము తాడిపత్రి పట్టణం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు, అనంతపురము నగర జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ సాకే మురళి, నగర ఉపాధ్యక్షులు శ్రీ జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్, జిల్లా కార్యదర్శిలు శ్రీ సంజీవ రాయుడు, శ్రీ ఇండ్ల కిరణ్ కుమార్, శ్రీ చొప్పా చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీ అవుకు విజయకుమార్, శ్రీ ముప్పూరి కృష్ణ, మరియు నాయకులు శ్రీ బాలన్న (అడ్వకేట్), శ్రీ విజయభాస్కర్, శ్రీ వినయ్, శ్రీ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల మండల కేంద్రంలో గర్భవతులకు భోజనం



శింగనమల, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శనివారం వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచన మేరకు బీసీ హాస్టల్ వార్డెన్ మస్తాన్. సాయి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్. వైద్య సిబ్బంది దివ్య. శైలజ. టిడిపి నాయకులు సి వెంకటేశు. శంకర్. విజయ్. చిన్న లింగన్న. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేషనల్ హై వే అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమావేశం అయ్యారు.గత నెల రోజుల క్రితం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శింగనమల మరవకొమ్మ రోడ్డు కనుమరుగు గాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, హై అధికారులు తో కలిసి,పర్యటించారు.ఈ నేపథ్యంలో హైవే అధికారులు స్పందించి, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమావేశం అయ్యారు. శింగనమల మరవకొమ్మ రోడ్డు కు అనుసంధానం చేసే క్రమంలో హైవే రోడ్డు లో అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు గురించి చర్చించి, పై అధికారులు కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## కీ.శే. బండారు నారాయణస్వామి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తాత కీ.శే. బండారు నారాయణ స్వామి 19వ వర్ధంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం, సిద్దరాంపురం గ్రామంలోని సమాధి కి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశీస్సులు పొందార.







# రాయలసీమ లో హైకోర్టు రాకపోవడం చంద్రబాబు తప్పిదమేఅధికారులు



అనంతపురం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)
"అనంతపురం. (అనంత ప్రభ )అనంతపురం వై. ఎస్. ఆర్. పి. నాయకులు బాకే హాబిబుల్లా పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ లో హైకోర్టు రాకపోవడం చంద్రబాబు తప్పిదమే"

2014 లో రెండవ సారి రాష్ట్ర విభజన తరువాత రాజధాని అమరావతి గా ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం హైకోర్టును కర్నూలులో ప్రతిపాదన చేసిఉంటే భవిష్యత్తు లో హైకోర్టు సమస్య ఉండేది కాదు ఆ ప్రతిపాదనను ఆనాడు ఎవ్వరు వ్యతిరేకంగా మాట్లాడే వారు కాదు 2014 లోనే రాయలసీమ వాసులకు న్యాయం జరిగేది. రాజధాని మరియు హైకోర్టు ఒకే చోట ఉండాలని ఆనాడు బాబు తీసుకొన్న నిర్ణయం రాయలసీమ ప్రజలకు శాపంగా మారింది.

రాష్ట్రం ఇప్పటికి రెండు సార్లు విడిపోయినా విభజన ఫలాలు వెనుకబడిన రాయలసీమకు దక్కలేదు.

మద్రాసు నుండి ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి కలిసిపనిచేయడానికి ఆనాడు "శ్రీబాగ్ ఒడంబడిక" ను చేసుకొన్నారు. ఒడంబడిక ప్రకారం విభజన ఫలాలు వెనుకబడిన రాయలసీమ కు ఏనాడు దక్కలేదు ఆనాటి నుండి రాయలసీమకు అన్యాయం జరుగుతునే ఉన్నది.

జగన్మోహన్ రెడ్డి గారు న్యాయ రాజధానిగా కర్నూలు ను ప్రకటించి అక్కడ హైకోర్టు ఏర్పాటుకు చేసిన తీర్మానమునకు వ్యతిరేకంగా కొందరు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కర్నూలుకు హైకోర్టు రాకుండా అడ్డుకున్నారు.

బాబు కూడా కర్నూలు లో హైకోర్టు బెంచును ఏర్పాటు చేసామని 2024 ఎన్నికల్లో చెప్పారు, బాబు హామీ ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందో తెలియదు! కానీ

ఇప్పుడు కూడా బాబు ప్రతిపాదనను అడ్డుకొంటూ హైకోర్టు బెంచ్ కర్నూలో వద్దని హైకోర్టు లో పిటిషన్ దాఖలైంది.

రాయలసీమ ప్రజలు ఒక్క సారి గతాన్ని గుర్తుకు తెచ్చుకొంటె వాస్తవాలు అన్ని తెలుస్తాయి "ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి" ఆటంకంగా ఉన్న సర్కారు , రాయలసీమ వాసుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలు తొలగించడం కోసం మరియు మద్రాసు రాష్ట్రంలో కలిసున్న మన ప్రాంతం అక్కడ నుండి విడిపోవు టకు భవిష్యత్తు లో వచ్చే సమస్యలు పరిష్కరించుకొనుటకు సర్కార్, రాయలసీమ ప్రాంత నాయకులు 1937 లో మద్రాసు నగరంలో శ్రీ కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు గారి భవంతి "శ్రీ బాగ్" భవనంలో నవంబర్ పదాహారు నా రాయలసీమ సర్కారు ప్రాంతాల నాయకులు సమావేశమై భవిష్యత్తు లో అందరం కలిసి ఉండాలని రెండు ప్రాంతాల అభివృద్ధి కై కలిసి చేసుకొన్నా ఒప్పందమే శ్రీ బాగ్ ఒడంబడిక చేసుకొన్నారు,ఈ ఒడంబడికలో చేసుకొన్న ఒప్పందం ప్రకారం రాజధాని ఎక్కడ ఉండాలి హైకోర్టు ఎక్కడ ఉండాలి అనే విషయాన్ని అందురు కలిసి ఒప్పందం చేసుకోవడం జరిగింది.

కాని ఇప్పటికి రెండు సార్లు రాష్ట్రం విడిపోయినా రెండు ప్రాంతాల పెద్దలు చేసుకొన్న "శ్రీ బాగ్" వడంబడిక కు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు, ఆనాటి నుండి నేటి వరకు రాయలసీమకు అన్యాయం జరుగుతూనే వుంది.

భవిష్యత్తు లో హైకోర్టు విషయమై ప్రాంతీయ విభేదాలు రాకుండా వెనుకబడిన రాయలసీమ వాసులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, 2024 ఎన్నికల్లో హైకోర్టు విషయమై చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అములు చేయాలని డిమాండు చేస్తున్నాము

AP 4PG 09 02 2025 sunday qxp_Layout 1 09-02-2025 07:00 AM Page 3



## పప్పు శనగ రైతులను ఎలక్ట్రానిక్ కాటా తో మోసం చేస్తున్న దళారీలు



ఉరవకొండ , ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామం లో ఎలక్ట్రికల్ కాటా తో రైతులను మోసం చేస్తున్న దళారీలు పై తూనికలు కొలతల శాకాధికారి శంకర్ స్పందించి అమిద్యాల గ్రామ రైతులతో మాట్లాడారు. పప్పు శనగ రైతుల నుండి తుకాల్లో అధిక మొత్తంలో అనగా 5 నుండి 6 కేజీల వరకు అదనంగా తీసుకున్నారని రైతులు వాపోయారు. గ్రామమునందు ఉన్న 7 మంది దళారీల యొక్క ఎలక్ట్రానిక్ త్రాసులను పరిశీలించారు. ఎటువంటి రిమోట్ బోర్డు గాని, ఇతరత్రా అనవసర పరికరాలు కానీ ఉన్నవి లేనివి పరిశీలించి తూకాలను సరిచూసి ముద్రలను వేసి ధ్రువపత్రములను జారీ చేశారు. దళారీలు రైతుల వద్ద నుండి ధాన్యం అధిక మొత్తంలో తీసుకొనుట జరిగిన వారిపై లీగల్ మెట్రాలజీ చట్ట ప్రకారం దళారీ యొక్క లైసెన్స్ రద్దుచేసి అధిక మొత్తంలో అపరాధ రుసుము విధించబడునని తూనికలు కొలతల శాఖాధికారి శంకర్ హెచ్చరించారు.

## పామిడి లో మైసూరు దత్తపీఠం ఉత్తర పీఠాధిపతి చే ప్రత్యేక పూజలు..



పామిడి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

పామిడి పట్టణం నందు 20లక్షల వ్యాయ%శీ%తో నిర్మించిన అనఘాత్రేయ దత్త పాదుక క్షేత్రం దత్తాత్రేయ గుడి లో నూతనంగా తయారు చేయించిన నవగ్రహా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మైసూరు దత్త పీఠం ఉత్తర పీఠాధిపతి, పురోహితుల బృందం ఆధ్వర్యంలో కలశ స్థాపన మండపారాధన నవగ్రహ మూల మంత్ర జపములు, హెూమములు నిర్వహించడం జరిగింది. నవగ్రహ వాహనాలు, సతీమణులతో సహా నూతన విగ్రహాలు చేయుంచడం ఇక్కడ ప్రత్యేకత అని ఆలయ కమిటీ వారు తెలిపారు. దాతలకు విశేష సేవలు అందిస్తున్న కార్యకర్తలను స్వామివారు సత్కరించడం జరిగింది.

## గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్.. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి



ధర్మవరం, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నేటి సమాజంలో గుండె నొప్పితో బాధపడుతూ, గుండెపోటుతో చాలామంది మృతి చెందుతున్నారు. ఇటువంటి సమయంలో నేటి ప్రభుత్వం పేదల గుండెకు భరోసాగా, 45 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ వేయించి, ప్రాణాల నుండి కాపాడటం జరుగుతోందని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గుండెపోటు అనేది అధికంగా బీపీ, షుగర్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం రావడం, గుండె దడ రావడం, స్పృహ కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలు అని తెలిపారు. ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వెనువెంటనే మొదటి గంటలోపు తాము ఇచ్చే వైద్య చికిత్సలతో పాటు ఇంజక్షన్ వేయించుకున్నప్పుడు పూర్తి దశలో ప్రాణము నుండి కాపాడగలమని వారు తెలిపారు. ప్రభుత్వమే 45 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్టెమి గుండెకు భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు మొదటి గంటలోనే అత్యంత కీలకంగా భావించి వెంటనే ప్రాణాలను కాపాడుకోవడానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. గుండెపోటు వచ్చిన గంటలోపే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ తో ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని తెలిపారు. పేదల కోసమే ప్రభుత్వం ఇటువంటి సేవలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక పరీక్షలను నిర్వహించి మొదటి గంటలోనే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ ను 24 మంది రోగులకు ఇచ్చి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. వీటిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ప్రతిరోజు అవగాహన చేయడం జరుగుతోందని తెలిపారు.

## 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి నెలలు నెలలు కావాలా? - జాబ్ కేలండర్ ప్రకటించకపోతే ఉద్యమాలు చేస్తాం

ఉరవకొండ, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద నిర్వహించిన సమావేశంలో ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటినా ఇంతవరకు ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు పొట్టకొడుతోంది అని అన్నారు.

తొలి సంతకం చేసి 7 నెలల 20 రోజులు

2024 జూన్ 13వ తేదీన చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పై పెట్టారని గుర్తు చేశారు. నారా లోకేష్ కూడా 2024 జూన్ 25వ తేదీన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక తొలి సంతకం చేసింది కూడా డీఎస్సీ ఫైల్ మీదేనని చెప్పారు. తండ్రీకొడుకులిద్దరూ డీఎస్సీ ఫైల్‌పై సంతకాలు చేసి ఈ రోజుకు సరిగ్గా.. 7 నెలల 20 రోజులన్నారు. ఇన్ని రోజులు గడిచినా మీరు పెట్టిన తొలి సంతకమే అమల్లోకి రాకుంటే ఎలాగని ప్రశ్నించారు. కేవలం 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఇంకా నెలలు నెలలు తీసుకుంటుందన్నారు.



ఒక్క నోటిఫికేషన్‌తో 1.25 లక్షల శాశ్వత ఉద్యోగాలు

రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని.. ఆ ఐదేళ్లలో చంద్రబాబు భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108 మాత్రమేనని తెలిపారు. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 3 లక్షల 97 వేల 128 మంది అని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 మే 30వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సరిగ్గా అదే ఏడాది అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజు నాటికి.. అంటే సీఎంగా బాధ్యతలు తీసుకున్న నాలుగంటే నాలుగు నెలలకు ఏకంగా 1 లక్షా 25 వేల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను భర్తీ చేశామన్నారు. దేశ చరిత్రలో ఒకే నోటిఫికేషన్‌తో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు.

వైఎస్ జగన్ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఏకంగా 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగాలు 44 వేలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు 3 లక్షల 73 వేలు భర్తీ చేశామన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 3 లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులు ఉంటే.. 2024లో వైఎస్ జగన్ దిగిపోయే సమయానికి 6 లక్షల 48 వేల మంది ఉద్యోగులు ఉన్నారంటే ఎవరి హయాంలో ఉద్యోగాలు ఎక్కువ వచ్చినట్టు? అని ప్రశ్నించారు.

వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వరధరాజులు బ్రహ్మారెడ్డి సుబ్బు ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో దొంగలు దొంగతనాలు జోరు. - నేరాలు అధికం రికవరీ స్వల్పం.








ఉరవకొండ , ఫిబ్రవరి 7 (అనంత ప్రభ)

ఉరవకొండ సర్కిల్లో దొంగలు దొంగతనాలు నానాటికి పెరిగిపోతున్నాయి. నేరాలు అధికమవుతున్నప్పటికీ రికవరీ మాత్రం నామమాత్రంగా ఉంది. రెండు రోజుల క్రితం పాత స్టేట్ బ్యాంకు సమీపంలో మన్నెల రామాంజనేయులు అనే విలేకరి ఇంట్లో దొంగలు ప్రవేశించి నింపి ఉన్న గ్యాస్ సిలిండర్,,రెండు సైకిళ్లను ఎత్తుకెళ్లారు. ఇది మరవకమునుపే గత రాత్రిఆర్టీసీ సమీపంలో ఉన్న మూడు గృహాలలో చోరీకి విఫల యత్నం జరిగింది. దొంగ మొదట ఓ ఇంట్లో ప్రవేశించి ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను బెదిరించాడు. దర్జాగా ఆ ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకొని చోరీయత్నం చేయగా మహిళలు కేకలు వేశారు. దీంతో ఆ దొంగ తిరిగి పక్కనే ఉన్న మరో ఇంట్లోకి వెళ్లి డాబా పైకి ఎక్కి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ లోగా ఇంటి యజమానులకు మహిళ సమాచారం అందించారు. దొంగ కోసం అందరూ కలిసి వెతకడం ప్రారంభించారు. దొంగ డాబాపై ఉన్న పైపుల మాటున నక్కి ఉండిపోయారు. బాధితులు అందరూ కలిసి వెతికే సాహసం చేయకపోగా మీనమేషాలు లెక్కించారు. ఈ లోగా పోలీసులకు కబురు అందించారు.. వారు వచ్చి దొంగను పట్టుకోవడానికి భయపడ్డారు. ఉద్యోగరీత్యా తాము పోలీసు మని అయితే తాము సాధారణ పౌరులమే అని, దొంగ వద్ద ఏమైనా మారణాయుధాలు ఉన్నాయేమో అని వెనకంజ వేశారు. దీంతో బాధిత కుటుంబీకులు చుట్టుముట్టి పోలీసులకు అప్పగించారు.

ఇది ఇలా ఉంటే ఆర్టీసీ ఆవరణంలోని ఓ కిరాణా షాపులోకి వారం క్రితం చోరీకి పాల్పడేయత్నం చేశారు. షట్టర్ ను పెకలించారు. షట్టర్ వెనకాల కొన్ని వస్తువులు అడ్డంగా ఉండటంతో దొంగకు అనుకూలించకపోగా గల్లా పెట్టెలోని చిల్లరను తస్కరించారు. సరిగా 2 వారాల క్రితం ఆర్టీసీ బస్సులో చెకింగ్ చేస్తున్న ఓ అధికారి భుజం మీద దొంగ చేయి వేసి అతని జేబులోని సెల్ కాచేసే యత్నం చేశారు. అధికారి జాగ్రత్తపడి చెయ్యిని తొలగించారు. రెండో మారు చేయి వేసి సెల్ఫోన్ కాల్ చేశారు. దీంతో అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ హుషారు పడి సెల్ ఫోన్తో పరుగెత్తుకెళ్ళారు. ఆవరణంలో ఉన్న ముళ్ళ పొదల్లోకి వెళ్లి కనిపించకుండా పోయినట్లు తెలిసింది.

గతంలో మాలపాటి శ్రీనివాసులు మీనుగ మధుబాబులకు చెందిన రెండు సెల్ ఫోన్లు చోరీకి గురయ్యాయి. ఇక్కడ సెల్ ఫోన్లు చోరీ నిత్యకృత్యం అయింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదులు చెత్తబుట్ట దాఖలు చేశారు. ఇక్కడ షరా మామూలే అయింది. పదోవ వార్డులో ఇళ్లల్లో పాచి పనిచేస్తూ కష్టపడి కూడబెట్టుకున్న నగదు బంగారం చోరీ అయింది. బాధిత మహిళా ఫిర్యాదు చేసింది. నేటి వరకు రికవరీ లేదు. పెన్నహెూబిలంలో రెండుసార్లు నగదు బంగారం చోరీ అయ్యింది. అక్కడ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఉంది. మరి ఏం ప్రయోజనం ఓన గూరింది.

గతంలో పనిచేసిన ఎస్ఐ వెంకటస్వామి హయాంలో లక్షలాది రూపాయలు విలువ చేసే బంగారం,నగదు అపహరణలు, విచ్చలవిధి దొంగతనాలతో బాధితులు ప్రజలు బెంబేలెత్తిపోయారు. 25 నేర సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని, అతని సస్పెండ్ చేసి ఉన్నతాధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర డిజిపి తిరుమల రావుకు మాలపాటి శ్రీనివాసులు, మీనుగ మధుబాబు మరికొందరు బాధిత లబ్ధిదారులు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. విచారణ పెండింగ్లో ఉంది.

ఇంతకు ముందు ఒక లెక్క ఇప్పటినుంచి మరో లెక్క అన్న చందంగా పాత సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టారు. పనిచేసిన అనుభవం, ప్రాంతం పై పట్టు ఉందని భావించిన బాధితులకు మండల ప్రజలకు తీవ్ర ఆశనిపాతం ఎదురయ్యింది. ఏమాత్రం ప్రయోజనం లేదు. దొంగలు,దొంగతనాలు నగదు, బంగారు అపహరణ ఉరవ'కొండంత' పెరుగుతున్నాయి. అయితే రికవరీ ధ్యాసే లేదు, పోలీసుల ప్రతిస్పందన అంతంత మాత్రమే.

కొందరు ప్రజాప్రతినిధులు చోటామోటా నాయకులు నిత్యం పోలీసులను కలవటం, పూల హారాలు వేసి సాలువలు కప్పడం భజనలు చేస్తుంటారు. డబ్బులు బంగారం పోగొట్టుకున్న బాధితులు గోడు పట్టించుకునే వారే లేరా అని ఏ కరువు పెడుతున్నారు.

ఉరవకొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కొందరు పోలీసులపై నమ్మకం విశ్వాసం నానాటికి తగ్గిపోతున్నదనే భావన బాధితుల్లో సర్వత్రానెలకొని ఉంది.

రాత్రిపూట సరైన పహారా లేకపోవడం, దొంగలు పాత నేరస్తులపై కొరవడిన నిఘా వైఫల్యమే నిత్య, వరస దొంగతనాలకు


వూతమిస్తోంది. గతంలో పనిచేసిన అధికారి మొదలు ఇప్పటివరకు జరిగిన వరస దొంగతనాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రికవరీ చేసి బాధిత లబ్ధిదారులకు ఉరవ'కొండంత 'అభయాన్ని ఇచ్చి, అబద్రత భావానికి చెక్ పెడతారని ప్రజలు ఆశిస్తున్నారు.







## దోసకాయ వలన కలిగే అద్భుత ప్రయోజనాలు



దోసకాయలు ఆరోగ్యానికి అవసరమయ్యే అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాల యొక్క గొప్ప మూలం. వీటిలో ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కె మరియు పొటాషియం అధికంగా ఉంటాయి, ఇవన్నీ శరీరంలో ముఖ్యమైన పాత్రలను పోషిస్తాయి.

విటమిన్ సి అనేది యాంటీఆక్సిడెంట్, ఇది హానికరమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. విటమిన్ కె ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనది మరియు రక్తం గడ్డకట్టడంలో సహాయపడుతుంది. పొటాషియం ఒక ఖనిజం, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

దోసకాయలు విటమిన్ ఎ, విటమిన్ బి6 మరియు మెగ్నీషియం వంటి ఇతర పోషకాలను కలిగి ఉంటాయి, అలాగే ఫైబర్, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**దోసకాయలోని ఆరోగ్య ప్రయోజనాలు**

**మెరుగైన జీర్ణక్రియ:** దోసకాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇవి మలం మృదువుగా మరియు సులభంగా బయటకు వెళ్లడానికి సహాయపడతాయి.

**హైడ్రేషన్:** దోసకాయలు 95% కంటే ఎక్కువ నీటిని కలిగి ఉంటాయి, ఇవి హైడ్రేట్‌గా ఉండటానికి మంచి మార్గం. దోసకాయలు తినడం వలన మీరు రిఫ్రెష్ భావనను మరియు శక్తిని పొందవచ్చు, ముఖ్యంగా వేడి వాతావరణంలో లేదా వ్యాయామం తర్వాత తీసుకోవడం చాలా మంచిది.

**బరువు తగ్గడం:** దోసకాయలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. నీరు మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన, ఇది ఎక్కువ కేలరీలు తీసుకోకుండా మీరు పూర్తి మరియు సంతృప్తిగా అనుభూతి చెందడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడం లేదా బరువు పెరగటానికి ఆహారంలో భాగంగా చేసుకోవడం ఉత్తమం.

**మెరుగైన చర్మ ఆరోగ్యం:** దోసకాయలు చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ప్రముఖమైన పదార్థం, ఎందుకంటే వాటిలో విటమిన్ సి మరియు కెఫిక్ యాసిడ్ ఉన్నాయి, ఇవి చర్మపు చికాకు మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దోసకాయలను తినడం వల్ల హైడ్రేషన్ మరియు ముఖ్యమైన పోషకాలను అందించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**ఉబ్బరం తగ్గించడం :** దోసకాయలు శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి, ఇవి కళ్ల చుట్టూ ఉబ్బిన ప్రాంతాన్ని తగ్గిస్తాయి. అందుకే మీరు స్పాలలో లేదా సినిమాల్లో కళ్లపై దోసకాయ ముక్కలను ఉపయోగించడం తరచుగా చూస్తారు.

**దోసకాయతో అందం మెరుగు పరుచుకోవడం ఎలా?**

దోసకాయలు మీ ఆరోగ్యానికి మాత్రమే కాదు, మీ చర్మం మరియు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దోసకాయల యొక్క కొన్ని సౌందర్య ప్రయోజనాలు ఇక్కడ తెల్సుకుందాం:

**చర్మ సంరక్షణ:**

దోసకాయలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే సమ్మేళనాలను కలిగి ఉంటాయి మరియు చికాకు లేదా ఎర్రబడిన చర్మానికి ఉపశమనం కలిగి ఇస్తాయి. దోసకాయ ముక్కలు లేదా రసాన్ని చర్మానికి అప్లై చేయడం వల్ల ఎరుపు మరియు చికాకు తగ్గుతుంది.

AP 4PG 09 02 2025 sunday qxp_Layout 1 09-02-2025 07:00 AM Page 4



# 'కాలేజ్ రోజుల్లోనే అలా పిలిచేవారు..': నేషనల్ క్రష్ ట్యాగ్‌పై రష్మిక షాకింగ్ కామెంట్స్





రష్మిక మందాన.. ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ కన్నడ బ్యూటీ టాలీవుడ్ లో వరుస విషయాలను అందుకుని స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. ఇక అల్లు అర్జున్- సుకుమార్ క్రేజీ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప' సినిమాతో 'నేషనల్ క్రష్' గా మారింది. ఈ సినిమాతో రష్మిక వర్ల్డ్ వైడ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. తన అందం, అభినయంతో కోట్లాది మంది ఫ్యాన్స్ ను సొంతం చేసుకుంది రష్మిక. ఇటీవల బాలీవుడ్ లో అడుగుపెట్టి ఈ బ్యూటీ దుమ్మురేపుతోంది. నేషనల్ క్రష్ ట్యాగ్ గురించి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నటి రష్మిక మందన్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

నేషనల్ క్రష్ రష్మిక 'ఛావా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా నటించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. ఈ సినిమాను దివ్యంజలి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దినేష్ విజయన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన సతీమణి యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా, అశుతోష్ రాణా, దివ్య దత్తా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ సినిమా వర్ల్డ్ వైడ్ గా ఫిబ్రవరి 14న ఇది విడుదల కానుంది.

ఇవే కాకుండా రష్మిక చేతులో 'సికిందర్'అనే బాలీవుడ్ మూవీ కూడా ఉంది. ఈ సినిమాకు ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ కండాల వీరుడు సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలో పూర్తికాబోతుంది. షెడ్యూల్ ప్రకారం ఈసినిమా మార్చిలో విడుదల కానుంది. ఇలా భారీ బడ్జెట్, మల్టీ స్టారర్ మూవీలో రష్మికకు బాలీవుడ్ లో మరో భారీ అవకాశం లభించింది. అంతే కాకుండా.. 'కుబేర', 'సికందర్', 'థామా', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' సినిమాల్లో రష్మిక యాక్ట్ చేస్తున్నారు.

రష్మిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నేషనల్ క్రష్ ట్యాగ్‌ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తాను ఇప్పుడు అందరి ప్రేమాభిమనాలు సొంతం చేసుకుంటున్నానని పేర్కొంది. మూవీ లవర్స్ నుంచి ప్రేమను అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో రష్మిక మందన్నా మాట్లాడుతూ.. "నేషనల్ క్రష్ టైటిల్ తన మొదటి సినిమా కిరిక్ పార్టీ (2016) తో ప్రారంభమైంది. అంతకంటే ముందు, కాలేజ్ రోజుల్లో నేను చాలా మందికి క్రష్‌ని, తరువాత అది కర్ణాటక క్రష్‌గా, చివరికి నేషనల్ క్రష్‌గా మారాను. ఈ రోజు ప్రేక్షకులందరూ నన్ను అమితంగా ఇష్టపడటం చూస్తుంటే 'నేషనల్ క్రష్' అనే దశ నుంచి ముందుకు వచ్చినట్లు ఉంది' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేసింది.

ఇప్పుడు తాను ప్రేక్షకుల అందరిలో గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాననీ, నేషనల్ వైడ్ గా ఇలా గుర్తింపు పొందడం తనాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుందని పేర్కొంది. అలాగే.. ప్రేక్షకుల జీవితాల్లో భాగమైపోయాననిపిస్తుందని రష్మిక ఆనందం వ్యక్తం చేశారు. అలాగే.. యేసు బాయి పాత్ర చేయడం చాలా ప్రత్యేకమైన అనుభూతి అని, తొలుత ఈ అవకాశం వచ్చినప్పుడు ఆశ్చర్యపోయానని చెప్పారు. ఇలాంటి పాత్ర చేయడం జీవితాంతం గుర్తిండిపోతోందంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వ-యంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవ-సరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# తండేల్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

జాలరి కుటుంబాలకు చెందిన రాజు (నాగచైతన్య), సత్య (సాయిపల్లవి) చిన్నతనం నుంచి ప్రేమించుకొంటారు. ప్రతీ ఏటా కొన్ని నెలలు పాటు వేటకు రాజు తన గ్రామస్థులతో కలిసి వెళ్తుంటారు. అలా కొన్ని నెలలపాటు రాజు కోసం ఎదురు చూస్తూ ఆయన ప్రేమకై పరితపిస్తుంటుంది. ఈ క్రమంలో భారీ తుఫాన్‌లో చిక్కుకొన్న రాజు బృందం భారతీయ సముద్ర జలాల సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశిస్తారు. ఇక ఇదిలా ఉండగా, తన ప్రాణం కంటే మిన్నగా ప్రేమించిన రాజును కాదనుకొని వేరే వ్యక్తితో సత్య పెళ్లికి సిద్ధపడుతుంది.

రాజు, సత్య మధ్య ప్రేమ వ్యవహారం ఎలా సాగింది? సత్యకు ఇచ్చిన మాటను రాజు ఎందుకు తప్పాడు? సత్యకు ఏం మాట ఇచ్చాడు? ఎందుకు మాటను తప్పాల్సి వచ్చింది? మాట తప్పిన రాజుకు శిక్ష విధించేందుకు సత్య ఎలాంటి నిర్ణయం తీసుకొన్నది? పాకిస్థాన్ పోలీసులకు పట్టుబడిన రాజు బృందానికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? తండేల్ అంటే లీడర్‌గా తనతో పాటు వచ్చిన 22 మంది జాలర్ల కోసం ఎలాంటి తెగింపుకు పాల్పడ్డాడు. పాకిస్థాన్ జైలు నుంచి విడుదలకు అనుమతి లభించినా రాజు బృందం ఎందుకు బయటకు రాలేకపోయింది? వేరే వ్యక్తితో సత్య పెళ్లికి సిద్ధపడిన విషయం తెలిసిన రాజు రియాక్షన్ ఏమిటి? చివరకు పాక్ జైలు నుంచి ఎలాంటి కండీషన్ల మధ్య రాజు బృందం విడుదలైంది? సత్య, రాజు ప్రేమ కథకు ముగింపు ఏమిటనేది ఈ సినిమా కథ.

ఉత్తరాంధ్రలో జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకొని దర్శకుడు చందూ మొండేటి ఎంచుకొన్న పాయింట్ బాగుంది. స్టోరీ పాయింట్ చుట్టు రాసుకొన్న లవ్ ట్రాక్ సినిమాకు ప్రాణంలా నిలిచేలా చేశాడు. కానీ కథ చెప్పడంలోను సాగదీసి సాగదీసి విసిగించేలా కొన్ని సీన్లు పెట్టుకోవడం పంటి కింద రాయిలా అనిపిస్తుంది. ఇక సాయిపల్లవి, నాగచైతన్యను బాగా నమ్ముకొని.. మిగితా క్యారెక్టర్లకు బీ గ్రేడ్ యాక్టర్లను ఎంచుకోవడం వల్ల సినిమాకు రావాల్సిన ఫీల్, స్టేటస్ మిస్ అయిందనే ఫీలింగ్ కలుగుతుంది. సాయిపల్లవికి పెళ్లి చేసుకోవాలనుకొన్న వ్యక్తిని నాసిరకమైన యాక్టర్ పెట్టడం వల్ల మూవీకి కనెక్టివిటీ మిస్ అయిందనిపిస్తుంది. కాకపోతే సాయి పల్లవి, చైతూ కోసం రాసుకొన్న సన్నివేశాలు ఫస్టాఫ్‌కు ప్లస్ పాయింట్‌గా మారాయి.

ఇక సెకండాఫ్ విషయానికి వస్తే.. పాకిస్థాన్ ఎపిసోడ్ విషయంలో స్క్రిప్టుపరంగా చాలా లోపాలు కనిపించాయి. సినిమాటిక్ లిబర్టీ ఎక్కువగా తీసుకోవడం వల్ల కథలో ఉండే ఇంటెన్సిటీ, జెన్యూనిటీ తేలిపోయింది. ఇక సెకండాఫ్‌లో కొన్ని సీన్లు ఎమోషన్స్‌ను బ్రేక్ చేశాయనిపిస్తుంది. ఇలాంటి లోపాలన్నింటిని సాయిపల్లవి తన ఫెర్ఫార్మెన్స్, ప్రజెన్స్‌తో సరిదిద్దిందనే చెప్పవచ్చు. ఇక కీలక సన్నివేశాల్లో ముఖ్యంగా ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే కొన్నీ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య యాక్టింగ్ హైలెట్‌గా అనిపిస్తుంది. కొన్ని సీన్లు సాగదీసినట్టు, మరికొన్ని సీన్లు ఎమోషనల్ ఉండటంతో మిక్స్‌డ్ ఫీలింగ్స్‌తో ఎట్టకేలకు సినిమా ముగిసిందనే ఫీలింగ్ కలుగడం సహజంగానే అనిపిస్తుంది.

తండేల్ సినిమాను ఆద్యంతం సాయిపల్లవి మెట్టు ఎక్కించే ప్రయత్నం చేసింది. కథాపరంగా ఉన్న కొన్ని లోపాలను కూడా తన పెర్ఫార్మెన్స్‌తో కనిపించకుండా చేసేలా నటించింది. సత్య పాత్రలో జీవించింది. చాలా సన్నివేశాల్లో ఉద్వేగభరితమైన నటనతో ప్రేక్షకుడిని కంటతడి పెట్టించేలా చేస్తుంది. నాగచైతన్య విషయానికి వస్తే.. తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. రాజు పాత్రను ఓన్ చేసుకొని నటించిన విధానం బాగుంది. యాక్షన్, ఎమోషన్స్, లవ్ ట్రాక్‌లో చైతూ, సాయిపల్లవి జోడి ఇరగదీసిందనే చెప్పొచ్చు. మిగితా పాత్రల్లో దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, తమిళ నటులు కరుణాకరన్, ఆడుక్కాలమ్ నరేన్, పాకిస్థాన్ జైలర్ పాత్రలో ప్రకాశ్ బేలవాడి, మహేష్ ఆచంట తన పాత్రలకు తగినట్టుగా నటించారు.




సాంకేతిక విభాగాల పనితీరు విషయానికి వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ వర్క్ స్పెషల్ ఎట్రాక్షన్. చాలా చోట్ల పేలవమైన సన్నివేశాలకు దేవీ శ్రీ ప్రసాద్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో బాగా ఎలివేట్ చేయడంలో సక్సెస్ అయ్యాడు. పాటలు సినిమాకు నెక్ట్స్ లెవెల్ అనే విధంగా ఉన్నాయి. పోర్టు సీన్లు, సముద్ర మీద సన్నివేశాలు, పాకిస్థాన్, వాఘా బోర్డర్ సీన్లను సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్ బాగా చిత్రీకరించాడు. నాగేంద్ర ఆర్ట్ వర్క్ బాగుంది. బన్నీ వాసు అనుసరించిన నిర్మాణ విలువలు క్లాస్‌గా ఉన్నాయి.

జాలర్ల కుటుంబాల్లో ఉండే వెతలు, సాధకబాధకాల బ్యాక్ డ్రాప్‌తో ఎమోషనల్ లవ్ స్టోరి, దేశభక్తి అంశాలను కలిపి రూపొందించిన చిత్రం తండేల్. నటీనటుల పెర్ఫార్మెన్స్ ఈ సినిమాను నిలబెట్టాయని చెప్పాలి. సాయిపల్లవి పెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు బ్యాక్ బోన్ కాగా.. నాగచైతన్య యాక్టింగ్ సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్. టెక్నికల్ అంశాలు సినిమాలో డామినేట్ చేసే అంశాలుగా కనిపిస్తాయి. కథ, కథనాల పరంగా చందూ మొండేటి ఇంకా బాగా వర్క్ చేసి ఉండాల్సిందనిపిస్తుంది. లాజిక్స్, స్క్రిప్టుపరంగా లోపాలను వెతక్కుండా సినిమా చూస్తే.. సినిమా తెగ నచ్చేస్తుంది. లవ్ సీన్లు, యాక్షన్ ఎపిసోడ్స్ కొత్త అనుభూతిని పంచుతాయి. ఈ సినిమా పక్కాగా థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ సినిమా. సాయిపల్లవి, చైతూ యాక్టింగ్ కోసం ఈ సినిమాను చూడండి.. డోంట్ మిస్.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com